ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 12.09.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జ్ఞాన భారతంపై జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటారు.
2. రాజకీయ పార్టీలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు - జాతీయ ప్రాముఖ్యత, ప్రజా సమస్యలను ప్రస్తావించి, అర్ధవంతమైన చర్చలు, సంభాషణలకు పార్లమెంటును వేదికగా మార్చాలని - లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు.
3. చక్కెర పరిశ్రమ దేశానికి వెన్నెముకగా ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి తెలిపారు.
4. ఆసియా కప్ క్రికెట్‌లో భాగంగా నిన్న అబుదాబిలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్‌పై బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

-------------------

**PM-GYAN BHARATAM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో జ్ఞాన భారతంపై జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొంటారు. మాన్యుస్క్రిప్ట్, డిజిటలైజేషన్, సంరక్షణకు ఉద్దేశించిన జ్ఞాన భారతం పోర్టల్‌ను కూడా మోదీ ప్రారంభించి, ప్రసంగిస్తారు. భారతదేశ జ్ఞాన సంపద వారసత్వాన్ని తిరిగి పొందడం" అనే ఇతివృత్తంతో మూడు రోజుల పాటు జరిగే సమావేశం నిన్న ప్రారంభమైంది. భారత మాన్యుస్క్రిప్ట్ సంపదను పునరుజ్జీవింపజేయడానికి మార్గాలపై చర్చించడానికి ఈ సమావేశంలో ప్రముఖ పండితులు, సాంకేతిక నిపుణులు, విధాన నిపుణులు పాల్గొంటున్నారు. మాన్యుస్క్రిప్ట్ పరిరక్షణ, డిజిటలైజేషన్ టెక్నాలజీ, మెటాడేటా ప్రమాణాలు, సాంస్కృతిక దౌత్యం, పురాతన లిపి అర్థాన్ని విశ్లేషించడం వంటి కీలకమైన రంగాలపై అరుదైన

మాన్యుస్క్రిప్ట్‌ల ప్రదర్శన కూడా ఈ కార్యక్రమంలో ఉన్నాయి.

**NSD**

---------------------

**PM - MAURITIUS PM**

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ప్రధానమమంత్రి నరేంద్ర మోదీ - మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులంతో సమావేశమయ్యారు. తాము ద్వైపాక్షిక అంశాలతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించామని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం, సముద్ర భద్రతతో సహా మరికొన్ని రంగాల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి కూడా అంగీకరించామని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**S/B PM MODI**

**NSD**

---------------------

**KARNATAKA-OM BIRLA**

రాజకీయ పార్టీలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు - జాతీయ ప్రాముఖ్యత, ప్రజా సమస్యలను ప్రస్తావించి, అర్థవంతమైన చర్చలు, సంభాషణలకు పార్లమెంటును వేదికగా మార్చాలని - లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. బెంగళూరులో జరిగిన 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో స్పీకర్ మాట్లాడుతూ.. శాసనసభ్యులు రాజకీయలకు అతీతంగా, ప్రజాప్రతినిధులుగా చర్చలలో పాల్గొనాలని కోరారు. సభలో కార్యకలాపాల ప్రమాణాలు తగ్గిపోవడంపై ఆయన నిరాశ వ్యక్తం చేశారు. కార్యకలాపాలకు అంతరాయం కలిగించడానికి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎన్నికైన సభ్యుని గౌరవం - సభలో ఆయన చర్చించే విధానం, అనుసరించే ప్రమాణం ద్వారా వ్యక్తం అవుతుందని అన్నారు. పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలలో జరిగే చర్చలను అప్‌లోడ్ చేయడానికి డిజిటల్ సంసద్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశామని ఓం బిర్లా తెలిపారు.

**S/B OM BIRLA**

రాజ్యసభలో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ... శాసనసభ్యులు విధాన

రూపకల్పనలో పాల్గొనాలని, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సభలో అర్థవంతమైన, సంభాషణల ద్వారా శాసన ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

**NSD**

---------------------

**GADKARI - BIO ENERGY CONFERENCE**

చక్కెర పరిశ్రమ దేశానికి వెన్నెముకగా ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో కలిసి 3వ విడత ఇండియా షుగర్ - జీవ ఇందన సభలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. 20 శాతం ఇథనాల్ మిశ్రమంతో బయోఎనర్జీ రంగం మన దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని అన్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి శిలాజ ఇంధన దిగుమతిని తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గత పదకొండు సంవత్సరాలుగా దేశంలో ఇథనాల్ మిశ్రమం 1.5 శాతం నుండి 20 శాతానికి పెరిగిందని స్పష్టం చేశారు. చెరకు సాంప్రదాయ పంట నుండి వ్యూహాత్మక ఆర్థిక, ఇంధన ఆస్తిగా పరిణామం చెందిందని గడ్కరీ అన్నారు.

**బైట్ ... గడ్కరి**

**NSD**

---------------------

**ASHWINI VAISHNAW-MAKE IN INDIA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, 'మేక్ ఇన్ ఇండియా' దృష్టితో దేశం - ఐటీ, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. నిన్న జైపూర్‌లో లఘు ఉద్యోగ్ భారతి నిర్వహించిన ఐదేథాన్ 2025 ముగింపు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఐటీ రంగంలో మన దేశం సాధిస్తున్న పురోగతి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని అన్నారు. దేశంలో ఎలక్ట్రానిక్ తయారీ 11.5 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన పరిశ్రమగా అభివృద్ధి చెందిందని, 25 లక్షల మందికి పైగా ఉపాధిని కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. మన దేశం ఎలక్ట్రానిక్ ఉత్పత్తి దేశీయ

అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతుల ద్వారా అంతర్జాతీయ మార్కెట్లను కూడా తీరుస్తుందని వైష్ణవ్ అన్నారు.

**NSD**

--------------------

## CRICKET-ASIA CUP

ఆసియా కప్ క్రికెట్‌లో భాగంగా నిన్న అబుదాబిలో జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్‌పై బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 143 పరుగులు చేసింది. 144 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 3 వికెట్లు కోల్పోయి ఛేధించింది. బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ 39 బంతుల్లో 59 పరుగులు చేసి, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

**NSD**

--------------------

## UPDATE NEPAL-INTERIM GOVT

నేపాల్ లో ప్రస్తుత హింసాత్మక పరిస్థితిపై రాజ్యాంగానికి లోబడి సంప్రదింపులు జరుపుతూ దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ అన్నారు. ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై ప్రభుత్వం నిషేధం విధించడంపై, ప్రభుత్వ అవినీతిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసి గత కొన్ని రోజులుగా హింసకు పాల్పడిన నేపథ్యంలో పౌడెల్ ఈ వ్యాఖ్యలు చేశారు. హింసాత్మక ఘర్షణల్లో అనేక మంది ప్రాణాలను కోల్పోయారన్నారు. ఈ సంఘటనలు దేశ ప్రధానమంత్రి కెపి శర్మ ఓలి రాజీనామాకు కూడా దారితీశాయి. ప్రస్తుత సంక్షోభానికి రాజ్యాంగ పరిష్కారాలను గుర్తించడంపై తాను దృష్టి సారించానని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దేశంలో శాంతిభద్రతలను కాపాడడంపై దృష్టి సారించానని అధ్యక్షుడు పౌడెల్ ఒక ప్రకటనలో తెలిపారు.

**NSD**

--------------------

**SHUKLA MP-I**
**12.09.2025**
**PM - MAURITIUS PM**

Prime Minister Narendra Modi has said that his Mauritius counterpart Dr. Navinchandra Ramgoolam's visit to Kashi in Uttar Pradesh, has become even more special considering the cultural significance of this city and the strong cultural linkages between India and Mauritius. In a social media post, Mr, Modi said that they reviewed all aspects of bilateral cooperation and discussed regional as well as global issues. Prime Minister said that they also agreed to deepen cooperation in infrastructure, healthcare, digital technology, energy, maritime security and more.

**CB/RAHISUDDIEN/0400**

**SHUKLA MP-I**
**12.09.2025**
**KARNATAKA-OM BIRLA**

Lok Sabha Speaker Om Birla has called upon the political parties and the elected representatives to transform Parliament into a platform for meaningful debates, discussions and dialogues that can raise matters of national importance and public issues. Speaking at the inauguration of the 11th Commonwealth Parliamentary Association India Region Conference in Bengaluru, the Speaker asked the legislators to rise above their political affiliations and participate in the deliberations as people’s representatives. He expressed dismay over the falling standards of the proceedings in the House. Registering his concern over deliberate and systematic attempts to disrupt the proceedings, he said the dignity of the elected member will be judged by the standard of his debate and discussions in the House. He informed that efforts are being made to make the legislature more transparent and accountable. Mr Birla further said that Digital Sansad online platform is developed for the Parliament and state Assemblies to upload their deliberations held in the House. The Deputy Speaker in Rajya Sabha Harivansh also raised the issue of disruption and disorder in the House. He also appealed to the legislators to get involved in the policy making exercise and address the challenges faced by the people that they represent. He said that they need to build the trust of people in the legislative process by meaning and productive dialogue in the House. Chief Minister of Karnataka Siddaramaiah, deputy Chief Minister D K Shivakumar, Karnataka Assembly Speaker U T Khader and Chairman legislative Council Basavaraj Horatti among other dignitaries were present on this occasion.

**CB/SUDHINDRA/BENGALURU/MAIL/0405**

**SHUKLA MP-I**
**12.09.2025**
**PM-GYAN BHARATAM**

Prime Minister Narendra Modi will participate in the International Conference on Gyan Bharatam in New Delhi this evening. He will also launch the Gyan Bharatam Portal, a dedicated digital platform to accelerate manuscript digitisation, preservation, and public access, and address the gathering on the occasion.

The three-day conference began yesterday under the theme "Reclaiming India's Knowledge Legacy through Manuscript Heritage". The Conference has brought together leading scholars, conservationists, technologists and policy experts to deliberate on pathways for revitalising India's unparalleled manuscript wealth and to place it at the heart of a global knowledge dialogue. It also include an exhibition showcasing rare manuscripts and scholarly presentations on critical areas such as manuscript conservation, digitisation technologies, metadata standards, legal frameworks, cultural diplomacy, and decipherment of ancient scripts.

**CB/ANUPAM/0413**

**SHUKLA MP-II**
**12.09.2025**
**CRICKET-ASIA CUP**

In Cricket, Bangladesh registered their first-ever T20 win over Hong Kong by cruising to a seven-wicket victory in their Asia Cup Group B game in Abu Dhabi last night. Chasing 144 runs for victory, Bangladesh reached the target with 7 seven wickets in hand and 14 balls to spare. Earlier, put into bat, Hong Kong scored 143 for 7 in stipulated 20 overs. Bangladesh Skipper Litton Das starred with a fluent 59 off 39 balls, while Taskin Ahmed, Tanzim Hasan Sakib and Rishad Hossain picked up 2 wickets each. Nizakat Khan scored 42 off 40 while Ateeq Iqbal picked up 2 wickets for Hong Kong. Litton Das was adjudged player of the match.

**CB/IANS/NET/TV/0530**